
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | సంపుటి : 4, సంచిక : 08 | మంగళవారం డిసెంబర్ 09, 2025 | పేజీలు : 6 | వెల : రూ.3-00



గుడుంబాపై పోలీసుల కఠిన చర్యలు

4లో..

# ది బెస్ట్ స్టేట్ 'తెలంగాణ'



- ప్రపంచంలోనే.. 2047 నాటికి..
- రాష్ట్ర భవిష్యత్తు కోసం భారీ లక్ష్యాలు
- తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులకు ఆహ్వానం, నిపుణుల సహకారానికి పిలుపు






**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**


2047 నాటికి ప్రపంచంలో అత్యుత్తమ రాష్ట్రంగా తెలంగాణను మార్చాలని ప్రభుత్వం సంకల్పించి ందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణను దేశంలో ముందంజలో నిలపాలన్న లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ తొలి రోజు సదస్సులో సీఎం మాట్లాడుతూ.. భవిష్యత్తు కోసం నిర్ణయించిన ఆర్థిక, సామాజిక లక్ష్యాలను నిపుణులు, మేధావులు, పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు. రాష్ట్ర ప్రజలు, నిపుణులు, పెట్టుబడి దారులు కలిసి ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణను సేవా రంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం అనే మూడు ప్రధాన విభాగాలుగా విభజించి అభివృద్ధి ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. వీటిని వరుసగా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, గ్రామీణ వ్యవసాయ రీజియన్ ఎకానమీ అనే మండళ్లుగా అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ లక్ష్యాల సాధనలో ప్రజల అభిప్రాయాలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగ సూచనలు, ఐఎస్బీ, నీతి ఆయోగ్ నిపుణుల పరిశోధనలు కీలక పాత్ర పోషించాయని సీఎం చెప్పారు. తెలంగాణ భవిష్యత్తు రూపకల్పనలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**- 2034 నాటికి 1ట్రిలియన్ డాలర్ ఎకానమీ**

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించినట్లు తెలియజేసిన సీఎం, 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని వెల్లడించారు. దేశ జీడీపీలో ప్రస్తుతం 5 శాతం వాటా అందిస్తున్న తెలంగాణ, భవిష్యత్తులో 10 శాతం వాటా సాధించడం ద్వారా జాతీయ అభివృద్ధికి ప్రముఖంగా సహకరించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. చైనా గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ అభివృద్ధి ఉదాహరణగా తీసుకుని, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ మోడళ్లను అధ్యయనం చేసి తెలంగాణ అభివృద్ధి వ్యూహం రూపొందించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఇప్పుడు ప్రపంచ స్థాయి పెట్టుబడులకు కేంద్రంగా ఎదిగే శక్తి రాష్ట్రానికి ఉందని సీఎం అన్నారు. పెట్టుబడిదారుల కోసం అనుకూల వాతావరణం, అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయని, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపేందుకు ప్రపంచవ్యాప్తంగా సహకారం కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ కష్టసాధ్యంగా కనిపించినప్పటికీ దాన్ని సాధించగల సామర్థ్యం, ధైర్యం రాష్ట్రానికి ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రణాళికలకు ప్రజలు, నిపుణులు, పెట్టుబడిదారులు తోడైతే తెలంగాణ లక్ష్యాలను అధిగమించి ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

- హెచ్చరికలు జారీ చేసిన తెలంగాణ పోలీసులు




**వేద న్యూస్, హైదరాబాద్ :**

రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో పౌరులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం ప్రమాదకరమని, ఇటువంటి చర్యలు మోసాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ ఆర్థిక నష్టం చవిచూడాల్సి వస్తుందని అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ ఫ్రెండ్‌షిప్, ఫేక్ అకౌంట్లు, డేటింగ్ ప్లాట్‌ఫారాలు, ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా మోసగాళ్లు నమ్మకాన్ని సంపాదించి డబ్బులు దోచుకునే ప్రయత్నాలు విస్తరిస్తున్నాయని పోలీసులు చెప్పారు. అపరిచితులు రిక్వెస్ట్‌లు పంపితే అంగీకరించకూడదని, తమ వ్యక్తిగత విషయాలు వారితో పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు తమ ఆర్థిక

మిగతా 3వ పేజీలో..

## కర్ణాటక సీఎంకు సుప్రీంకోర్టు నోటీసులు..

- వరుణ నియోజకవర్గ ఎన్నికపై సవాల్
- హైకోర్టు తిరస్కరించగా సుప్రీంకోర్టుకు పిటిషన్
- రాజకీయ పరిణామాల మధ్య కేసు చర్చనీయాంశం



**వేద న్యూస్ డెస్క్:**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ కావడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశమైంది. 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ కోర్టు ఈ నోటీసులు పంపింది. పిటిషన్‌లో సిద్ధరామయ్య 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, అందువల్ల ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని కోరారు. ఈ అభ్యర్థనతో ముందుగా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించిన పిటిషనర్‌కు, అక్కడి నుండి అనుకూల తీర్పు రాలేదు. హైకోర్టు పిటిషన్‌ను తిరస్కరించడంతో, కేసు సుప్రీంకోర్టుకు చేరింది. సుప్రీంకోర్టు విచారణ స్వీకరించి నోటీసులు జారీ చేయడం రాజకీయంగా సున్నితమైన పరిణామంగా భావిస్తున్నారు. ముఖ్యంగా సీఎం సిద్ధరామయ్యపై ఆరోపణలు, ఎన్నిక చెల్లుబాటు అంశం కోర్టు ముందుకు రావడం, చట్టపరంగా, నైతికంగా కొత్త చర్చలకు దారితీసే అవకాశం ఉంది. ఇక మరోవైపు, కర్ణాటకలో సీఎం మార్పు ఊహాగానాలు కొనసాగుతున్న సమయంలో ఈ నోటీసులు రావడం విశేషంగా మారింది. అదే సమయంలో నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు పంపడం,సుప్రీంకోర్టు విచారణ స్వీకరించి నోటీసులు జారీ చేయడం రాజకీయంగా సున్నితమైన పరిణామంగా భావిస్తున్నారు. ముఖ్యంగా సీఎం సిద్ధరామయ్యపై ఆరోపణలు, ఎన్నిక చెల్లుబాటు అంశం కోర్టు ముందుకు రావడం, చట్టపరంగా, నైతికంగా కొత్త చర్చలకు దారితీసే అవకాశం ఉంది. ఇక మరోవైపు, కర్ణాటకలో సీఎం మార్పు ఊహాగానాలు కొనసాగుతున్న సమయంలో ఈ నోటీసులు రావడం విశేషంగా మారింది. అదే సమయంలో నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు పంపడం, కాంగ్రెస్ పాలనలోని కీలక నేతలపై న్యాయపరమైన ఒత్తిడి మరింత పెరుగుతున్నట్లు సూచిస్తోంది.

## ఆగ్రోస్ భూమిని కాపాడిన హైడ్రా

- అక్రమ ఆక్రమణలపై చర్యలు - ప్రహరీ ఏర్పాటు, షెడ్డుల తొలగింపు
- వేల గజాల భూమి చిన్నప్లాట్లుగా విక్రయం కేసులు నమోదు

**హైదరాబాద్, వేద న్యూస్ :**

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలంలోని మౌలాలి - నాచారం ప్రాంతంలో తెలంగాణ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు చెందిన భూములను హైడ్రా విజయవంతంగా రక్షించింది. సర్వే నంబర్లు 29/1 మరియు 30లో కలిపి 23.28 ఎకరాలను ప్రభుత్వం తెలంగాణ ఆగ్రోస్‌కు కేటాయించినప్పటికీ, దానికి ఆనుకుని ఉన్న కాలనీల వైపు అనధికార నిర్మాణాలు, ప్రహరీలు, షెడ్డులు ఏర్పాటు చేసి ఆక్రమణలు కొనసాగుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయి. ఇప్పటికే సుమారు 4 ఎకరాలు కబ్జాలకు గురైనట్లు సమాచారం. ఆగ్రోస్ సంస్థ చైర్మన్ కాసుల బాలరాజు ఫిర్యాదుతో, కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. నివాసాలుగా ఉన్న నిర్మాణాలను తొలగించకుండా, వాటి జోలికి పోకుండా చర్యలు తీసుకున్నారు. అయితే ప్రీకాస్ట్ ఇటుకలతో నిర్మించిన ప్రహరీలు, చిన్న షెడ్డులు, స్క్రాప్ నిల్వ కేంద్రాలను తొలగించారు. చెత్త వేరు చేసే ప్రాంతాలు, వ్యాపారాపరమైన వినియోగాలు, కిరాయికి ఇచ్చిన నిర్మాణాలను ఖాళీ చేయించి, భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ భూమిలో అక్రమాలు కొత్తవి కావని, గతంలోనే పలు కేసులు నమోదు చేయబడినట్లు అధికారులు తెలిపారు. లావణ్య అనే మహిళ తప్పుడు పత్రాలతో రెండు ఎకరాలకు పైగా చిన్నప్లాట్లుగా అమ్మేసిన ఘటనలో ఆగ్రోస్ కేసులు పెట్టగా, ఆమె అరెస్ట్ అయినట్లు సమాచారం. ఆగ్రోస్ ఉద్యోగి రాజు కూడా 1200 గజాల భూమి ఆక్రమణలో భాగమైనట్లు



పేర్కొన్నారు. అలాగే మహేందర్ అనే వ్యక్తి దాదాపు 2,000 గజాలను ఆక్రమించి చిన్న షెడ్లు ఏర్పాటు చేసి వాటిని కిరాయికి ఇస్తున్నట్లు గుర్తించారు. వీరందరికీ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## 2026 ఏడాదికి సెలవులు ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

- 27 సాధారణ సెలవులు ప్రకటించిన ప్రభుత్వం
- 26 ఐచ్ఛిక సెలవుల జాబితా కూడా విడుదల
- భోగి నుంచి క్రిస్మస్ వరకు ముఖ్య పండుగలన్నీ చేర్పు

**హైదరాబాద్ వేద న్యూస్ :**

తెలంగాణ ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను రాష్ట్రంలో అమలు కానున్న సాధారణ మరియు ఐచ్ఛిక సెలవుల జాబితాను ప్రకటించింది. మొత్తంగా 27 సాధారణ సెలవులు, 26 ఐచ్ఛిక సెలవులు ఉండే విధంగా జాబితాను రూపొందించింది. ఈ మేరకు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, విద్యా సంస్థలకు సంబంధించిన క్యాలెండర్‌కు ఈ నిర్ణయం ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రభుత్వం ప్రకటించిన సాధారణ సెలవుల్లో భోగి, సంక్రాంతి, గణతంత్ర

మిగతా 3వ పేజీలో..

# సమస్యలే వేదిక..

- 'వేద న్యూస్' తెలుగు దినపత్రిక మూడేండ్ల జర్నీ
- ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా ముస్ముందుకు..
- 'వేద న్యూస్' కథనాలతో సర్కారీ ఆఫీసర్లలో కదలిక
- న్యూస్ పేపర్ స్టోరీలపై ఇంటెలిజెన్స్, ఎస్బీ వర్గాల ఆరా








**వేద న్యూస్, ప్రత్యేక ప్రతినిధి:**


ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా 'మీడియా' పత్రికలు వ్యవహరించాలి. ఆ మేరకు 'వేద న్యూస్' తెలుగు దినపత్రిక తన మూడేండ్ల ప్రయాణంలో సంతృప్తికర జర్నీ చేసింది. ఇక ముందు కూడా ప్రజా సమస్యలే వేదికగా.. ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తూ.. సమస్యలను లైమ్ లైట్ లోకి తీసుకొస్తూ.. వాటి పరిష్కారానికి అధికారులు కదిలేలా కృషి చేస్తుంది.

**సంచలన 'వేద న్యూస్' కథనాలు..**

'బరితెగింపు బాసిజం', 'విధులు కాని విధులు.. వేతన వెతలు' శీర్షికలతో వేద న్యూస్ తెలుగు దినపత్రిక ప్రధాన సంచికలో ప్రచురితమైన వరుస కథనాలు జీడబ్ల్యూఎంసీ వర్గాల్లో చర్చకు దారి తీశాయి. వరుస కథనాలతో గ్రూప్–4 ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి 'వేద న్యూస్' తీసుకెళ్లింది. బల్దియా పరిధిలో 'ఉన్నతాధికారి వక్రబుద్ధి!?' శీర్షికన 'వేద న్యూస్' ప్రచురించిన స్టోరీకి ఇంటెలిజెన్స్, ఎస్బీ వర్గాలు స్పందించాయి.! సదరు వ్యవహారంపై ఆరా తీశాయి. అంతర్ దృష్టి కలిగి.. లోతైన పరిశీలన, పరిశోధనతో 'వేద న్యూస్' ప్రచురించిన ఇలాంటి వార్తా కథనాలకు పాఠకుల నుంచి చక్కటి ఆదరణ లభించింది. 'తప్పు చేస్తే చర్యలుండవా?' శీర్షికన రెవెన్యూ వ్యవస్థలో ఓ అధికారి చేసిన తప్పిదంపై పబ్లిష్ అయిన స్టోరీ కూడా రెవెన్యూ వర్గాల్లో డిస్కషన్‌కు ప్లేస్ సంపాదించుకుంది. దీంతో పాటు "డబుల్' ఇండ్ల పంపిణీ ఇంకెప్పుడో?' శీర్షికన ప్రచురితమైన కథనం.. ప్రజలు ఇండ్లు కేటాయించ కపోవడం పడుతున్న ఇబ్బందులు ప్రస్తావించింది. ఇన్వెస్టిగేటివ్, లెగ్ వర్క్ స్టోరీలతో పాటు ఆసక్తికర కథనాలను, నిజాలను 'వేద న్యూస్' తెలుగు దినపత్రిక అందించింది. "పేట'కు దక్కని మంత్రి పదవి' శీర్షికన నర్సంపేట నియోజకవర్గానికి ఇప్పటి వరకు మంత్రి పదవి దక్కలేదనే విషయాన్ని మరోసారి తెరమీదకు 'వేద న్యూస్' తీసుకొచ్చింది. ఇది నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ మేరకు 'వేద న్యూస్' తెలుగు దినపత్రిక పలు ఆసక్తికర కథనాలను ప్రచురించగా, ఇక్కడ పేర్కొన్నవి.. మచ్చు తునకకు కొన్ని ఉదాహరణలు మాత్రమే..





































# పోషకాహారంతోనే ఆరోగ్యం

- డాక్టర్ అలేఖ్య



**వేద న్యూస్, ధర్మసాగర్ :**

పాఠశాల స్థాయిలో విద్యార్థులు సమతుల, ఆహారం సరైన పోషక ఆహారం తీసుకోవడం వలన పూర్తి ఆరోగ్యంగా ఉంటాడని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం అవుతుందని డాక్టర్ అలేఖ్య అన్నారు . స్కూల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ధర్మసాగర్ మండలం సాయి పేట ప్రభుత్వ హైస్కూల్లో హెల్త్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పరీక్షలలో మార్పులు గమనించిన విద్యార్థులను ఉన్నత స్థాయి వైద్య పరీక్షల కోసం రెఫర్ చేశారు. చేసి మందులు పంపిణీ చేశారు.ఎంపిహెచ్ఎ రమాదేవి, అంజమ్మ, హెచ్ఎం పద్మావతి తదితరులు

# ఆమనగల్లు నా పుట్టినిల్లు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**

ఆమనగల్లు గ్రామం నా పుట్టినిల్లని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు లక్ష్మీదేవి గూడెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆమనగల్లు గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆమనగల శ్రీ రామ లింగేశ్వర దేవాలయానికి 2 కోట్ల రూపాయలు మంజూరు చేశానని తెలిపారు.సన్న బియ్యం పథకం దేశ చరిత్రలోనే చారిత్రక ఘట్టంగా మిగిలిందన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పిల్లల సందీప్ నాయుడుని కత్తెర గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.అంతకుముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పిల్లల సందీప్ నాయుడుని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కాయ్య గౌడ్, శ్రీ రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేరసారాలు..బుజ్జగింపులు

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండలంలోని నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీల్లో ఆందోళన మొదలైంది ప్రతి పార్టీ నుంచి ఆయా గ్రామాల్లో సర్పంచ్ నుంచి వార్డు సభ్యులకు నాలుగు నుంచి పదిమంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. గ్రామస్థాయి కార్యకర్తలు ఏండ్లుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ కోసం ఎదురుచూస్తున్నారు. తమ నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గర టికెట్ కోసం ఆశావాదులు ఎదురుచూస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థులతో ఎలాంటి ఇబ్బందులు లేవు కానీ తమ పార్టీ రెబల్స్ అభ్యర్థులతో బుజ్జగింపులు జరుపుతున్నారు. కాంగ్రెస్ బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నుండి అధిక సంఖ్యలో పోటీ ఉండడం వారిని బుజ్జగింపడంలో పార్టీ నాయకులు నాన ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే నామినేషన్ల పర్వం ముగిసిన నేపథ్యంలో సీనియర్ నాయకులు రెబల్స్ సర్పంచ్ , వార్డు సభ్యుల ను బుజ్జగింపే ప్రయత్నంలో ఉన్నారు.

# మొబైల్ పోయిందా..ఆందోళన చెందవద్దు..!

- ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు



**వేద న్యూస్, మెదక్ జిల్లా:**

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో మొబైల్ ఫోన్ కీలకపాత్ర పోషిస్తోందని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, సోషల్ మీడియా అకౌంట్లు, ఫోటోలు, కాంటాక్ట్స్ వంటి ముఖ్యమైన డేటా ఉంటుందని గుర్తుచేశారు. ఫోన్ పోయినప్పుడు లేదా చోరీకి గురైనప్పుడు ప్రజలు ఆందోళన చెందకుండా సంబంధిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి, సిఇఐఆర్ పోర్టల్ (www.ceir.gov.in)లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల జిల్లాలో పోగొట్టుకున్న రూ.15,34,000 విలువగల 110 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు మొత్తం 1,734 మొబైల్ ఫోన్లను తిరిగి స్వాధీనం చేసుకొని బాధితులకు అందించామని ఎస్పీ తెలిపారు.తమ కోల్పోయిన ఫోన్లు తిరిగి రావడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు. సి ఇ ఐ ఆర్ పోర్టల్ సాయంతో పోయిన ఫోన్లను గుర్తించడం చాలా సులభమని, ప్రతి ఒక్కరు దీనిని వినియోగించుకోవాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఫోన్ పోయిన సందర్భంలో నిర్లక్ష్యం చేస్తే వ్యక్తిగత సమాచారం దుర్వినియోగానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.దొంగిలించిన ఫోన్లు నేరాలకు ఉపయోగించే అవకాశం ఉన్నందున సి ఇ ఐ ఆర్ లో నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. సెకండ్హ్యాండ్ ఫోన్లు కొనే ముందు అవి చోరీకి గురైయినవో కాదో తప్పనిసరిగా చెక్ చేయాలని సూచించారు.ఎవరికైనా మొబైల్ ఫోన్ దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. వీక్ పాస్వర్డ్ల వలన ఫోన్లు సులభంగా అన్‌లాక్ అయ్యి బ్యాంకింగ్ యాప్‌లు, యూపీఐ, వాట్సాప్ వంటి యాప్‌లలోని డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందన్నారు.మొబైల్ పోయిన వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు తెలియజేసి యూపీఐ లావాదేవీలను బ్లాక్ చేయించుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు.ఈ కార్యక్రమంలో మొబైల్స్ రికవరీలో సాంకేతిక నైపుణ్యం ప్రదర్శించిన ఐటీ కోర్ టీమ్ కానిస్టేబుల్స్ విజయ్, వెంకట్ గౌడ్, మహేందర్ గౌడ్, అలాగే వివిధ పోలీస్ స్టేషన్లలో సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఎస్పీ ప్రశంస పత్రాలను అందజేసి, రివర్డ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఐటీ కోర్ సిబ్బంది, సిఇఐ ఆర్ పోర్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**వేద న్యూస్, టేక్మాల్:**

పోస్టల్ బ్యాలెట్ ను ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది, సర్వీస్ ఓటర్లు ఉపయోగించుకోవలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్పష్టం చేశారు. టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు ఎన్నికల విధులు నిర్వహించేవారు. సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చే వారిని ప్రశాంతమైన వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

సమాచారాన్ని, ఆధార్, బ్యాంకు వివరాలు లేదా ప్రైవేట్ ఫోటోలు, వీడియోలు అడిగినా వెంటనే నిరాకరించాలని పోలీసులు పేర్కొన్నారు. ఇటువంటి మోసాల లక్ష్యం ఎక్కువగా యువత, ఉద్యోగులు, వృద్ధులు అయి ఉంటారని అధికారులు వెల్లడించారు. పరిచయం పేరుతో బంధం పెంచి, తర్వాత బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ చేసే సంఘటనలు కూడా నమోదవుతున్నాయి. ప్రజలు తమ వ్యక్తిగత డేటా ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉండేలా జాగ్రత్త వహించాలని, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేస్తేనే నష్టం తిరిగి పొందే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. మోసగాళ్లకు ఫోటోలు, వీడియోలు పంపకూడదుబీ అనుమానాస్పద ఆన్‌లైన్ లింకులు, వెబ్‌సైట్లు క్లిక్ చేయకూడదని కూడా సూచించారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడమే ఈ నేరాలను అడ్డుకునే ఉత్తమ మార్గమని హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీసులు పిలుపు ఇస్తున్నారు.

# విత్తనాల బిల్లు, విద్యుత్ బిల్లులను కేంద్రం ఉపసంహరించుకోవాలి

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తనాల బిల్లు, విద్యుత్ బిల్లు 25 లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కేయం )జాతీయ కమిటీ బిల్లు ప్రతులను దగ్ధం చేయాలని ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు, బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న రైతులనుతొలగించి,భారతదేశ విత్తన సార్వభౌమత్వాన్ని కొన్ని బహుళజాతి,దేశీయ గుత్తాధిపతులకు అప్పగించాలనే ఆర్ఎస్ఎస్, బీజేపీ యొక్క పెద్ద రాజకీయ ప్రాజెక్టులో విత్తన బిల్లు భాగం.రైతుల హక్కులను,రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడం ద్వారా గుత్తాధిపతులు విత్తనాలను దోపిడీ చేసే ధరలను సులభతరం చేయడం ద్వారా రైతులను పిండడం,దోచుకోవడాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయని,విత్తనాల బిల్లు 2025 ముసాయిదా భారతదేశ నియంత్రణ నిర్మాణాన్ని (మొక్క రకాలు,రైతుల హక్కులు రక్షణ) చట్టం- 2001(జీవ వైవిధ్యంపై సమావేశం) కింద భారతదేశం యొక్క అంతర్జాతీయ నిబద్ధతలకు భిన్నంగా చేస్తుంది.విత్తన రంగంలో సమతుల్యతను పెద్ద కార్పొరేట్ లకు అనుకూలంగా మారుస్తుందన్నారు. 2025 ముసాయిదా విద్యుత్ బిల్లు భారత విద్యుత్ వ్యవస్థను పెద్ద ఎత్తునప్రైవేటీకరణ,వాణిజ్యీకరణ,కేంద్రీకరణ కోసం రూపొందించబడింద రూపొందించబడిందని వారు ఆరోపించారు.ఇది అమలు చేస్తే దశాబ్దాలుగా నిర్మించిన సమగ్ర,సామాజికంగా నడిచే విద్యుత్ చట్టాన్ని కూల్చివేసి,విద్యుత్ పంపిణీ




ఉత్పత్తి యొక్క అత్యంత లాభదాయక విభాగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తుంది .ప్రభుత్వ రంగం నష్టాలు,సామాజిక బాధ్యతలను భరించవలసి ఉంటుంది.క్రాస్-సబ్సిడీలను తొలగించడం వల్ల పేద,గ్రామీణ కుటుంబాలకు విద్యుత్ సుంకాలు ఎరుగుతాయి, అసమానత పెరుగుతుంది.రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుంది.కార్పొరేట్ ప్రయోజనాలతో నడిచే ఈచర్యప్రజలకు,రైతు లకు ,కార్మికుల కు వ్యతిరేకం అన్నారు.ముసాయిదా విద్యుత్ బిల్లును రద్దు చేసే వరకు, వారు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్ లు రాచర్ల బాలరాజు, చిర్ర సూరి సుధమల భాస్కర్, వల్లందాస్ కుమార్, ఐత నగేష్,మొగిలయ్య, మైదం పాణి ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**వేద న్యూస్,కాసిపేట:**



మండలంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతి యుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల నిర్వాహక యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లను బలోపేతం చేసింది. ఈ నేపథ్యంలో కాసిపేటలో సర్పంచ్ అభ్యర్థులతో సమన్వయ సమావేశం నిర్వహించి కీలక మార్గదర్శకాలు తెలియజేశారు. ఈ సమావేశంలో మందమర్రి సీఐ, శశిధర్ రెడ్డి ఎమ్మార్వో సునీల్ దేస్ పాండే, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ , ఎంపీవో సప్తర్ అలీ కాసిపేట, ఎన్నికల వ్యయ పర్యవేక్షక బృందం, దేవాపూర్ ఎస్ఐ పాల్గొన్నారు. అభ్యర్థులకు ఎన్నికల నిర్వహణ, ప్రవర్తనా నియమావళిపై విస్తృతంగా వివరించారు. అధికారులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అక్రమాలు, ప్రలోభాలు, డబ్బు పంపిణీ, మద్యం సరఫరా సహా నిబంధనల ఉల్లంఘనలు జరగకూడదని ప్రచారానికి అనుమతించబడిన సమయాల్లో మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలని సోషల్ మీడియా పోస్టులు, రవాణా వినియోగం, ప్రచార వాహనాలపై ఉన్న పరిమితులను కచ్చితంగా పాటించాలని గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు అభ్యర్థులు సహకరించాలని సూచించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించేలా అనుకూల వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని అధికార యంత్రాంగం స్పష్టం చేసింది.సమన్వయ సమావేశంతో రానున్న ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, సమన్వయం మరింత బలపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 2026 ఏడాదికి సెలవులు ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

దినోత్సవం, మహాశివరాత్రి, హోలి, ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, గుడ్ ఫ్రైడే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి, బక్రీద్, మొహర్రం, బోనాలు, స్వాతంత్ర్య దినోత్సవం, ఈద్ మిలాద్ ఉన్ నబీ, శ్రీకృష్ణాష్టమి, వినాయక చవితి, మహాత్మా గాంధీ జయంతి, సద్దుల బతుకమ్మ, విజయ దశమి, దీపావళి, కార్తీక పౌర్ణమి, క్రిస్మస్ ప్రపంచంలోని ప్రధాన పండుగలు ఉన్నాయి. ఈ జాబితాలో రంజాన్, విజయదశమి, క్రిస్మస్ పండుగల మరుసటి రోజు కూడా సెలవుగా ప్రకటించడం విశేషం. ముఖ్య పండుగల తర్వాత రోజు విశ్రాంతి అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే మైనారిటీ, ప్రాంతీయ పండుగలకు ప్రాధాన్యత ఇవ్వబడింది. ఐచ్ఛిక సెలవుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 26 రోజుల జాబితాను ప్రకటించింది. ఉద్యోగులు తమ సౌకర్యం ప్రకారం, నియమావళి ప్రకారం వీటిలో నుంచి సెలవులు వినియోగించుకోవచ్చు. వచ్చే ఏడాది సెలవుల ప్రణాళికను ముందుగానే ప్రకటించడం వల్ల ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, విద్యాసంస్థల అకడమిక్ క్యాలెండర్ రూపొందించడంలో పెనుప్రయోజనం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# ఆశీర్వదించి.. అవకాశమివ్వండి

- నెల జీతం గ్రామ అభివృద్ధికే వెచ్చిస్తా..
- బాండ్‌పై పలు హామీలు.. దేవునూరు సర్పంచ్ అభ్యర్థి సందీప్
- ఉంగరం గుర్తుకు ఓటేసి.. గెలిపించాలని అభ్యర్థన



**వేద న్యూస్, హన్మకొండ:**

సర్పంచ్‌గా ప్రతి నెల వచ్చే రూ. 6,500 .. మొత్తం గ్రామపంచాయతీ అభివృద్ధి కే ఖర్చు చేస్తానని దేవునూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి (స్వతంత్ర) కే సందీప్ హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన బాండ్ పేపర్ పై సోమవారం వెల్లడించారు. దీంతోపాటు పలు హామీలను ఆయన దే వు నూరు గ్రామస్తులకు తెలిపారు. "సర్పంచ్‌గా గెలిచిన తర్వాత సర్పంచ్‌కి వచ్చే జీతం ప్రతి రూపాయి గ్రామ అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తాను. దేవునూర్ గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదల కోసం కేటాయించిన భూమిని అర్హులైన ప్రతి పేదవారికి పంపిణీ చేస్తాను.గ్రామంలోని వీధిలైట్లు, డ్రైనేజ్, మంచినీరు ప్రతి ఒక్క ఇంటికిఅందేలా చూస్తాను. గ్రామ అభివృద్ధికి సర్కారు నుంచి వచ్చే నిధులకు సంబంధించిన పైసలను నెలనెలా నోటీస్ బోర్డ్‌పై పెట్టి ప్రజల అభిప్రాయంసేకరించి.. గ్రామ అభివృద్ధి పనులను చేస్తాను. ప్రజల అభిప్రాయంతోనే అభివృద్ధి పనులు చేస్తానని వాగ్దానం చేస్తున్నాను.గ్రామంలో విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయం ఏర్పాటు చేస్తాను.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్సెంటర్ ఏర్పాటు చేస్తాను. అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలకు సరిపోయేలాఅదనంగా రూములు ఏర్పాటు చేస్తాను. గ్రామ అభివృద్ధికి మీ అందరి సహాయసహకారంతో ముందుండి సేవకుడినై ముందుకు నడిపిస్తాను." అని వెల్లడించారు. ఇనుపరాతి గుట్టలను 'ఎకోటూరిజం హబ్'గా మార్చే ప్రయత్నంలో గ్రామ ప్రథమ పౌరుడిగా పూర్తి సహకారం అందిస్తానని, ధర్మసాగర్ రిజర్వాయర్ గేట్ల ద్వారా వచ్చే నీటి ప్రవాహం వల్ల రైతులకు కలుగు నష్టాన్ని శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తానని, యాకూబ్ అలీషా వద్ద కొత్త బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. సీరియల్ నం.1పై ఉంగరం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

# అట్టహాసంగా ఫ్లాగ్ మార్చ్

**వేద న్యూస్, కాసిపేట:**




రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు దేవాపూర్ ప్రాంతంలో భారీ స్థాయిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మార్గదర్శకత్వం లో, దేవాపూర్ ఎస్ఐ గంగారం నేతృత్వంలో, సీఐ శశిధర్ రెడ్డి (మందమర్రి), రామ కృష్ణాపుర్, కాసిపేట, దేవాపూర్ స్టేషన్ల సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిసి సుమారు 50 మంది పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. దేవాపూర్ పట్టణం పరిసర గ్రామాల్లో నిర్వహించిన ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రజల్లో నమ్మకాన్ని పెంచి, ఎన్నికలు శాంతి యుతంగా సాగేందుకు తీసుకున్న కీలక అడుగుగా భావిస్తున్నారు. పోలీసుల భారీ ప్రదర్శనతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం మరింత నియంత్రణలో ఉండేలా చర్యలు చేపట్టారు.అధికారులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని, చట్ట విరుద్ధ చర్యలు, ఓటర్లను బెదిరించడం, డబ్బు మద్యం పంపిణీ, అశాంతి సృష్టించే ప్రయత్నాలు చేసిన వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులపై కూడా నిఘా ఉంచి కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, అశాంతి కలగకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు కూడా సహకరించి ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా ముగించేందుకు తోడ్పడాలని కోరారు."మీ భద్రత – మా బాధ్యత 24 గంటలు మీ సేవలో సిద్ధంగా ఉన్నాము" అని పోలీసులు ప్రజలకు సందేశం ఇచ్చారు.

# జీవమనుగడకు మార్గం!

## – ఆవరణ వ్యవస్థల తక్షణ సంరక్షణ చర్యలే

పర్యావరణ వ్యవస్థలలో శిలావరణ వ్యవస్థ, వాయు ఆవరణ వ్యవస్థ (భౌమ్యావరణ వ్యవస్థ), జలావరణ వ్యవస్థ.. సముద్ర ఆవరణ వ్యవస్థలు అన్ని కలుపుకొని అన్ని జీవులకు అనుకూలమైన (మొక్కలకు, జంతువులకు (స్థూల, సూక్ష్మజీవులు)) జీవావరణ వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ వ్యవస్థలలో సజీవ, నిర్జీవ ఘటకాలు ఉండి పరస్పర చర్యలో ఏర్పడిన వ్యవస్థలుగా ఒక జీవావరణ వ్యవస్థ రూపుదిద్దుకుంటుంది. ఆవరణ వ్యవస్థ అనేది జీవులు తమ పర్యావరణంతో బయోటిక్, అబియోటిక్ భాగాలు, పోషక చక్రాలు, శక్తి ప్రవాహాల ద్వారా కలిసి ఉంటాయి. ఈ వ్యవస్థలలో ఒకదానికొకటి సహ కరించుకొని బలమైన ఆవరణ వ్యవస్థగా రూపుడిద్దుకొంటాయి. సూక్ష్మంగా పరిశీలిస్తే పగడపు దిబ్బ పర్యావరణ వ్యవస్థలు అధిక ఉత్పాదక సముద్ర వ్యవస్థలు. ఎంతో గొప్ప జీవన అనుకూలనాలుగల ఈ భౌమ్యావరణం మానవుని కృత్రిమ చర్యల వలన తమ వివిధ ఆవరణ వ్యవస్థల గుణాలను, సహజ తత్వాన్ని కోల్పోతున్నాయి. దీనివల్ల వివిధ ఆవరణ వ్యవస్థసలు జీవుల జీవనానికి ప్రతికులంగా మారి ఆవరణాల సుస్థిరతకు, జీవావరణ సమతు ల్యానికి భంఘం వాటిల్లి జీవజాతుల మనుగడలేకుండా పోయి విలుప్తమవు తున్నాయి. ఇలా జరుగకుండా ఉండాలంటే మానవుడు ఆవరణవ్యవస్థలను అర్థంచేసుకొని వాటి మనుగడను కాపాడుకోవాలి. అప్పుడే అన్ని జీవులు వాటి ధర్మాన్ని నిర్వర్తించి జీవవైవిధ్యాన్ని కాపాడుకుంటాయి.

**ఆవాసాల రక్షణ ప్రపంచ పౌరుల బాధ్యత:**



ఆవాసాల సంరక్షణ అనేది ఒక అంతర్గత సమ్మేలిత చర్యలచే ప్రపంచ వ్యాప్తంగా విశ్వమానవ ప్రయత్నంగా అందరు కలిసి మాత్రమే చేపట్టవలసిన బాధ్యతతో కూడుకున్న పని. అప్పుడు మాత్రమే భౌమ్యావరణం ఆరోగ్యంగా ఉండి అన్నిజీవులకు సుస్థిరమైన జీవనాన్ని ఇవ్వగలవు. ఇందుకోసమే ప్రపంచమే వేదికలు అనేకదేశాల కలయిక కూటములు ఏర్పాటు చేసుకొని రకరకాలైన పర్యావరణ సమస్యల మీద ఎన్నో ప్రణాళికలు, పరిశోధనలు జరుపుతూ పరిష్కారం మార్గ రచనలు, కార్యాచరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. అనేక ఆవరణాలలో సమస్యలను గుర్తించి వాటికిపరిష్కార మార్గాలాను కనుగొని కార్యరూపం ఇస్తున్నారు. అయితే ఈ సందర్భంలో ఆవాస రక్షణకై స్వీయ, సామాన్య ప్రజల, ప్రభుత్వాల, అధికారుల, శాస్త్రజ్ఞ్యుల, పరిశోధకుల, స్వచ్ఛంద సంస్థల దశ, దిశా ప్రతీది అర్థం చేసుకొని ముందుకెళ్లే కార్యాచరణ, శాస్త్ర, సాంకేతికత అభివృద్ధి అంటూ ఒక్క మానవీయా వలయంలో ఒక్క మనిషి కి మాత్రమే



ప్రాధాన్య తనిస్తూ, మాన వ కేంద్రంగా మాత్రమే అభివృద్ధి జరుగుతోంది. ఇది ఏ ఆవాస సహజ త్వానికైనా ప్రమాదకరమే. కారణ లెన్ని చెప్పుకున్నా మాన వుని కృత్యాలతో ప్రకృతి, పర్యావరణ, సహజ వనరులపై అజమాయిషీ, అక్రమ ఆక్రమణ, విధ్వ ంసాల చర్యలకు ఎన్నో సజీవ, నిర్జీవ ఘటకాల మధ్యలో ఏర్పడే అసమతుల్యత వలన ఎన్నో జీవజాతులు రోజురోజుకు కనుమరు గవుతున్నాయి. ఆవాసం ఏదైనా మానవ కుత్రిమ చర్యల వలన (ఆంత్రపోజెనిక్ ఆక్టివిటీస్ ) బయో జియో కెమికల్ సైకిల్ సహజ చక్రంలో మార్పులు అతివేగవంతంగా (రాపిడ్లీ) జరుగుతోంది. దీని ప్రభావం వలన ఆ ప్రభావిత ఆవాసం తన సహజత్వాన్ని కోల్పోతోంది. ఈ కారణాలే ఆ ఆవాస క్షీణనతకు ముఖ్య కారణం. ఈ ప్రభావం సంబంధిత ఎకోసిస్టం యొక్క సజీవ, నిర్జీవ ఘటకాలను నిర్వీర్యం చేస్తూ ఆ ఆవాస మనుగడ అంటే జీవమనుగడ (ఫ్లోరా, ఫౌణ) పై మార్పును చాలా వేగవంతంగా చూపిస్తుంది. జీవుల క్షీనతకు దారితీస్తుంది. ఈ మార్పు జీవుల పుట్టుక, వాటియొక్క పోషణ, ఆహారపు గొలుసు, ఆహారపు వల, వాటి భిన్నమైన నివాసం, పెరుగుదల అభివృద్ధి, ప్రత్యుత్పత్తి, క్షీనత పై ప్రభావం చూపుతుంది, జీవ మనుగడ తలకిందులవుతుంది. అన్ని ఆవరణాలలో (భౌమ్య, జల, వాయు, జీవ ఆవరణాలు) సహజవనరుల, జీవుల మనుగడకు ముప్పు వాటిల్లుతుంది. అభివృద్ధి అవసరమే, అభివృద్ధిని ఎవరం కాదనలేం, నిజమే అది తీసిపారే యలేని వాస్తవం కానీ, శాస్త్ర, సాంకేతికత, అభివృద్ధి ఏదైనా జీవమనుగడకు అడ్డంకి కాకూడదు. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపి ఆవరణ ఆవాస అభివృద్ధికి పాటుపడాలి. మనిషి తమను తాము ప్రకృతి సహజ సిద్ధతకు అనుకూలంగా మార్పు చేసుకొని జీవించినప్పుడే ఈ భూమిపై జీవమనుగడ కొనసాగుతుంది. అదే ఈ భూమికి, ఆవరణ వ్యవస్థలకు, అన్ని జీవులకు సుభిక్షం, సురక్షితం.

**– రవిబాబు పిట్టల, ఫార్మర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, జేఎన్టీయూహెచ్, జాయింట్ సెక్రెటరీ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ.**

# గుడుంబాపై పోలీసుల కఠిన చర్యలు

## – లంబాడీతండా (కె)లో అక్రమ తయారీ కేంద్రం గుర్తింపు

**వేద న్యూస్, కాసిపేట:**



మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్య నిర్మూలనకు పోలీసులు దృఢ సంకల్పంతో ముందడుగు వేశారు. ఈ క్రమంలో ఎస్ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి లంబాడీతండా (కె) గ్రామ శివారులో విస్తృత తనిఖీలు చేపట్టారు.స్థానిక సమాచారం ఆధారంగా దాచిపెట్టిన గుడుంబా తయారీ కేంద్రాన్ని పోలీసులు గుర్తించి, అక్కడ ఉన్న సుమారు 150 లీటర్ల బెల్లం పానకం, డ్రములు, పరికరాలు, తయారీ సామగ్రిని పూర్తిగా ధ్వంసం చేశారు. గ్రామంలో అనుమానస్పదంగా నడుస్తున్న కార్యకలాపాలపై పోలీసులు కళ్లుగప్పకుండా నిఘా కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ "గుడుంబా తయారీ, విక్రయంలో పాల్గొనే వారికి ఎలాంటి ఉపశమనం లేదు. చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. గ్రామాల్లో అక్రమ మద్యాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారు" అని హెచ్చరించారు. తరువాత గ్రామస్థులతో మాట్లాడిన ఎస్ఐ ఎవరైనా అక్రమ మద్యం తయారీ లేదా విక్రయంపై సమాచారం గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని,గ్రామ ఆరోగ్యాన్ని దెబ్బతీసే గుడుంబా రవాణా, తయారీపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామాన్ని మత్తు బారినుండి కాపాడే బాధ్యతలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు పిలుపునిచ్చారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

**– ఏసీపీ సతీష్ బాబు**




**వేద న్యూస్, శాయంపేట:**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచు కోవాలని పరకాల ఏసిపి సి.సతీష్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని ఏంజెపి బాలుర పాఠశ ాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి సతీష్ బాబు మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న సైబర్ నేరలను దృష్టిలో ఉంచుకొని వరంగల్ కమీషనరేట్ ఎలాగైనా ఇట్టి నేరలను ఆపాలనే ఉద్దేశ్యం తో తీసుకున్న ఆలోచన ప్రకారం తీసుకు వచ్చిన సైబర్ సారధి 1930, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే ప్రోగ్రామ్ తో ప్రజలకు అవగాహనా కల్పించాలని శాయంపేట మండలం లోని ఎంజెపి బాలుర పాఠశాల లో అవగాహనా సదస్సు నిర్వహించారు. పిల్లలకు సైబర్ క్రైమ్ ,హెల్ప్ లైన్,, గోల్డెన్ అవర్ ,రిపోర్టింగ్, ఫ్రాడ్ లింక్స్ , ఓటీపీ షేరింగ్ ,గురించి తెలిపి ఇట్టి వాటిపై జాగ్రత్తగా ఉండాలని పిల్లలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపి, సిసిఎస్ ,శాయంపేట సీఐ పి.రంజిత్ రావ్, ఎస్సై జక్కుల పరమేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ బరిలో ధరవత్ దేవి కొండయ్య

**వేద న్యూస్,కాసిపేట:**



మంచిర్యాల జిల్లా కాసిపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి ధరవత్ దేవి కొండయ్య బరిలోకి దిగడంతో ఎన్నికలు రస వత్తరంగా మారాయి. తెలంగాణ ప్రభుత్వ అభి వృద్ధి కార్యక్రమాలు గ్రామస్తులకు చేరేలా కృషి చేస్తామనే ధృఢ నిశ్చయంతో ఆమె నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ధరవత్ దేవి కొండయ్యకు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వ్యక్తంగా మద్దతు తెలుపుతూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఓరియంట్ ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ గుర్తింపు సంఘం అధ్యక్షుడు సత్యపాల్ రావు కూడా దేవి%–%కొండయ్య దంపతులకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. గ్రామ అభివృద్ధిలో ఈ కుటుంబం నిరంతరం ముందుండి సేవలు అందించిందని ఆయన అభినందించారు.సర్పంచ్ అభ్యర్థిగా నిలిచిన దేవి కొండయ్య మాట్లాడుతూ "ప్రజల నమ్మకానికి తగినట్లుగా పంచాయతీ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రతి ఇంటికి శుద్ధి నీరు, విద్యుత్, రహదారుల అభివృద్ధి మా ప్రాధాన్యం" అని తెలిపారు.స్థానిక ప్రజలు, యువత, మహిళా సంఘాలు ఆమె అభ్యర్థిత్వంపై సానుకూల అభిప్రాయం వ్యక్తం చేస్తుండడంతో కాసిపేట సర్పంచ్ పోటీకి కొత్త చైతన్యం వచ్చిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# గ్రామంలో వేడెక్కిన పంచాయతీ ఎన్నికలు

**వేద న్యూస్,కాసిపేట:**



గ్రామ పంచాయతీ ఎన్నిక లు సమీపిస్తున్న కొద్దీ కాసి పేట మండలంలో ఎన్నికల వేడి రోజు రోజుకు పెరుగు తోంది. సర్పంచ్ అభ్యర్థులు ఇంటింటికీ పర్యటిస్తూ, ఓట ర్లను ఆకర్షించేందుకు ప్రచా రాన్ని వేగవంతం చేశారు. యువత, మహిళా సంఘాలు ,వృద్ధులు అందరిని చేరుకునే ప్రయత్నంలో అభ్యర్థులు తమ అభివృద్ధి ప్రణాళికలను విశదీకరిస్తున్నారు. రోజంతా ప్రచార వాహనాలు గ్రామాల్లో సందడి చేస్తుండగా, సాయంత్రం సమయాల్లో సభలు, చిన్న చిన్న సమావేశాలు, ఇంటికొకటీ మాట్లాడే తీర్లు కనిపిస్తున్నాయి. అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి గ్రామాల్లో శక్తిని ప్రదర్శిస్తూ ప్రజల్లో నమ్మకం కల్పించే ప్రయత్నంలో ఉన్నారు. మరోవైపు, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఎన్నికల అధికారులు హెచ్చరిస్తూ, ఎలాంటి అక్రమ ప్రచారం, డబ్బు పంపిణీ, మద్యం సరఫరా వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తున్నారు.గ్రామాల్లో ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొనగా, ఎవరి పక్షం భారీ ఆధిక్యం సాధిస్తుందనే అంశంపై రాజకీయ చర్చలు ఉధృతంగా సాగుతున్నాయి. మరికొన్ని రోజుల్లో సర్పంచ్ పోటీ ఎలా మారుతుందో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

వేద న్యూస్

మంగళవారం డిసెంబర్ 09, 2025

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్




**వేద న్యూస్, వరంగల్ :**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని వరంగల్ జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల)ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సోమవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్, ఏఐఎంఐఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి నుండి హరిశంకర్, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే సందీప్ మార్గం

- సర్పంచ్ అభ్యర్థిగా బరిలో యువనేత
- గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముమ్ముందుకు..





**వేద న్యూస్, హన్మకొండ:**

"ప్రజలు ఎప్పుడైనా సరే.. మాటలు కాదు చేతల్లో చేసి చూపించే వారినే తమ ప్రజా ప్రతినిధిగా నాయకుడిగా ఎన్నుకోవాలని, సదరు నేతకు అండగా నిలవాలని" పెద్దలు చెబుతుంటారు. ఈ కోవకు చెందిన లీడర్, యువనేత, అందరివాడు, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా ముందుండే వ్యక్తి .. సర్పంచ్ అభ్యర్థి కొంగంటి సందీప్. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలోని దేవునూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఈ యువనేత ప్రచారంలో ముందుకెళ్తున్నారు.

**సమస్యల పరిష్కారానికి ముందు వరుసలో..**

దేవునూరు గ్రామ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారానికి ముందుండే వారిలో కొంగంటి సందీప్ ఒకరని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. గతంలో గ్రామ ఊరచెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ సభలో ప్రస్తావించారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇరిగేషన్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శికీ ఫిర్యాదు చేశారు. ఊర చెరువు బాగుంటేనే ప్రజలకు దేవునూరు గ్రామ ప్రజలకు ఆదెరువు ఉంటుందని సందీప్ పేర్కొన్నారు. చెరువుకు హద్దులు నిర్ణయించాలని ఆఫీసర్లను కోరారు. ఈ క్రమంలోనే ఇరిగేషన్ ఆఫీసర్లు క్షేత్రస్థాయి పరిశీలనకు గ్రామానికి వచ్చిన సందర్భంలో.. ఊరచెరువు పరిసరాలను పరిశీలించి..చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి భూమిని కొందరు ఆక్రమించినట్టు ఆఫీసర్లు పేర్కొన్నారు. గ్రామ పరిధిలో రైతురుణమాఫీ విషయంలో ఓ రైతు విషయమై సందీప్ స్వయంగా కలెక్టరేట్‌లో కంప్లయింట్ చేసి.. మరీ అధికారుల చొరవతో సమస్య పరిష్కారానికి కృషి చేశారు.

**విద్యావంతుడిని ఆదరించాలని విజ్ఞప్తి**

దేవునూరు గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారుల పాలనలో స్పెషల్ ఆఫీసర్‌కూ యువనేత సందీప్ వినతి పత్రం సమర్పించడమే కాదు.. సమస్యలను స్పష్టంగా ప్రస్తావించి.. పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ధర్మసాగర్ రిజర్వాయర్ సమీపంలో క్వారీల నిర్వహణ వల్ల ప్రజలకు సమీప భవిష్యతులో ఇబ్బందులు కలుగుతాయని ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లారు. అంతే కాదు ఎండ్లబండ వద్ద బాంబు బ్లాస్టింగ్‌లు ఇష్టారీతిన చేసిన క్రమంలో యువనేత సందీప్..సమీపంలో గాయాలపాలైన కుటుంబాల వద్దకు వెళ్లి పరామర్శించారు. సదరు క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆఫీసర్లను కోరారు. ఈ మేరకు సామాన్య, సాధారణ యువకుడిగా, గ్రామంలో బాధ్యత గల పౌరుడిగా ప్రజలకు సంబంధించిన పలు సమస్యలపైన పోరాటం చేసిన తనను సర్పంచ్‌గా ఎన్నుకోవాలని ప్రజలను వినమ్రంగా సందీప్ కోరుతున్నారు. తనను ఆశీర్వదించి.. అవకాశమిస్తే.. సర్పంచ్‌గా చక్కటి పాలనను అందిస్తానని సందీప్ చెబుతున్నారు.

# లబ్ధిదారుల వివరాలు నిర్దేశిత గడువులోగా నమోదు చేయాలి

- కలెక్టర్ డా.సత్య శారద

**వేద న్యూస్, వరంగల్ :**



పిఎంఎవై పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు నిర్దేశిత గడువులోగా నమోదు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ లోని పైడిపల్లి, దేశాయిపేట, తిమ్మాపూర్, దూపకుంట ప్రాంతాల్లో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సంబంధిత విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పిఎం ఆవాస్ యోజన (పిఎంఏవై ) పథకంలో భాగంగా ఆన్ లైన్ పోర్టల్ లో ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను నిర్దేశిత గడువులోగా నమోదు చేయాలని సూచించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల అధికారులు సూచించిన పారామీటర్ ల ప్రకారం పూర్తి చేయాలని రెండు పడక గదుల ఇళ్ల లో శుభ్రత తో పాటు నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ, వంటి మౌలిక ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో బల్దియా సి ఎం.హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఆర్-బి ఈఈ రాజేందర్, ఎన్ పిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్ డి ఓ సుమా, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఈఈ లు సంతోష్ బాబు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలన అందరి బాధ్యత

- వరంగల్‌లో ఏసీబీ ర్యాలీలో కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్
- అవినీతి నిరోధక వారోత్సవం నిర్వహిస్తున్న తెలంగాణ ఏసీబీ

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**




అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం (డిసెంబర్ 9) సందర్భంగా, ఈ నెల 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ రాష్ట్రవ్యాప్తంగా "అవినీతి నిరోధక వారోత్సవం" నిర్వహిస్తోంది. ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, అవినీతిని అరికట్టడానికి సంయుక్త చర్యలు అవసరమనే భావనను సమాజం ముందుకు తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్‌లో అవినీతి వ్యతిరేక ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ పాల్గొని, విద్యార్థులు, ఏసీబీ అధికారులు మరియు ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి నినాదాలు చేశారు. అవినీతి వ్యతిరేక సందేశాలతో కూడిన బ్యానర్లు, అవగాహన నినాదాలు, 1064 టోల్ ఫ్రీ నంబర్‌పై ప్రచారం ఈ ర్యాలీ విశేషంగా నిలిచింది. ప్రజలు, ముఖ్యంగా యువత, అవినీతి పెరుగుదలను అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. "ప్రతి పౌరుడూ అవినీతి వ్యతిరేకంగా స్పందిస్తేనే వ్యవస్థ మారుతుంది. లంచం డిమాండ్ చేసే వారిని భయపడకుండా ఎవరైనా 1064 కు డయల్ చేయాలి," అని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదు దారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడుతాయని అధికారులు భరోసా ఇచ్చారు. అవినీతి నిర్మూలన బాధ్యత ప్రభుత్వం, సంస్థలు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కూడా కావాలని స్పష్టం చేస్తూ, ఏసీబీ అధికారులు ప్రజల్లో నైతిక విలువలు, బాధ్యతాభావం పెంపు అవసరాన్ని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రచార ర్యాలీలు, చర్చలు నిర్వహించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ప్రజలు అవినీతి నిరోధక చర్యల్లో చురుకుగా పాల్గొంటేనే సమాజంలో స్వచ్ఛత, పారదర్శకత పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రచారాన్ని మరింత విస్తరింపజేయాలని ఏసీబీ లక్ష్యంగా పెట్టుకుంది.

# సేవ చేసే అవకాశమివ్వండి

- సర్పంచ్ అభ్యర్థి రామంచ రాజు
- ప్రజలను కోరుతున్న యువనేత

**వేద న్యూస్, ఇల్లందకుంట:**



ప్రజాసేవే పరమావధిగా ఇల్లందకుంట మండల పరిధిలోని కనగర్తి గ్రామ సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు చేసిన రామంచ రాజు ప్రజాక్షేత్రంలో నిలబడి.. ప్రజల ఆశీస్సులు కోరుతున్నారు.


**యువనేతకు చాన్స్ ఇవ్వండి**

కనగర్తి గ్రామాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి రామంచ రాజు వెల్లడిస్తున్నారు. ప్రజాసమస్యలపై అవగాహన ఉన్న ..సమస్యల పరిష్కారానికి గళం వినిపించే చొరవ, ధైర్యం ఉన్న యువ నాయకుడు ప్రజాప్రతినిధిగా ఉంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజాశ్రేయస్సుయే తనకు ముఖ్యమని భావించే మనస్తత్వం కలిగిన రామంచ రాజు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నేపథ్యంలో.. గ్రామ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామ యువత, ప్రజలు తమ తరపున నిలిచి.. గ్రామ అభివృద్ధిని కాంక్షించే యువకుడు, యువ నాయకుడు అయిన రాజును ను గెలిపిస్తే.. ఆయన గ్రామ ప్రథమ పౌరుడిగా బాధ్యతలు చిత్తశుద్ధితో నిర్వర్తిస్తారని రాజు వర్గీయులు అంటున్నారు.తాను అందరివాడిగా గ్రామ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోరుతూ.. చిత్తశుద్ధితో పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి రామంచ రాజు రాజుపేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో నిత్యం అందుబాటులో ఉంటానని, విద్యావంతుడినైన తాను పలు విషయాలపై అవగాహన కలిగి ఉన్నానని, ముఖ్యంగా గ్రామ పిల్లలకు విద్య విషయమై సరైన మార్గంలో వెళ్లేలా తన వంతుగా పాటుపడతానని హామీనిస్తున్నారు. ప్రజలకు తనను ప్రజలు ఆశీర్వదించి.. ఒకసారి అవకాశమివ్వాలని రాజు కోరుతున్నారు.

# ఇంటర్ విద్యార్థినిని గొంతు కోసి చంపిన యువకుడు

- వారాసిగూడలో దారుణ హత్య - తల్లి కళ్లెదుటే ఘటన
- బాధితురాలిని పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి - నిరాకరణతో హత్య

**వేద న్యూస్ డెస్క్:**




హైదరాబాద్ నగరంలో ఇంటర్ విద్యార్థిని దారుణ హత్యకు గురైన ఘటన స్థానికులను కలచివేసింది. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వారాసిగూడలో పవిత్ర అనే విద్యార్థినిని ఆమె తల్లి కళ్లెదుటే గొంతు కోసి చంపిన ఘటన వెలుగులోకి వచ్చింది. మేనమామ వరుసకు చెందిన ఉమాశంకర్ బాధితురాలిపై పెళ్లి ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, ఉమాశంకర్ పవిత్రను వివాహం చేసుకోవాలని కోరుకున్నాడు. అయితే అతడు మద్యానికి బానిస కావడం కారణంగా పవిత్ర, ఆమె కుటుంబం ఆ సంబంధానికి నిరాకరించింది. దీనితో కోపం పెంచుకున్న నిందితుడు, పవిత్రతో మాట్లాడుతూనే అకస్మాత్తుగా కత్తితో దాడి చేసి గొంతు కోశాడు. గాయాల తీవ్రతకు ఆమె అక్కడికక్కడే మరణించింది. కూతురిని కాపాడేందుకు ప్రయత్నించిన తల్లికి అవకాశం లేకుండా పోయింది.హత్య చేసిన వెంటనే ఉమాశంకర్ అక్కడికక్కడే కత్తి, మొబైల్ వదిలేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, క్లూస్ టీమ్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేశారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసినట్లు పోలీసులు తెలిపారు. "హత్యకు గల కారణాలను అన్ని కోణాల్లో విచారిస్తున్నాం. నిందితుడిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటాం" అని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**వేద న్యూస్, హైదరాబాద్ :**




సోమవారం హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్" కార్యక్రమంలో బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పాల్గొన్నారు. గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ పెవిలియన్ స్టాల్స్ తో పాటు వివిధ రంగాలకు స్టాల్స్ ను ఎమ్మెల్సీ కొమరయ్య పరిశీలించారు.మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి సైదులుతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ నవీన్ నికొలస్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో తప్పనిసరిగా అమలు చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి. సర్కారు పాఠశాలలు, కళాశాలల్లో ఆధునీక సాంకేతికత ద్వారా డిజిటల్ లెర్నింగ్ సదుపాయాన్ని కల్పించాలి. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిశీలించడమే కాకుండా వారికి అత్యాధునీక సాంకేతిక పద్ధతులను అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్సీ మల్క సూచించారు. గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా ప్రారంభమైన గ్లోబల్ సమ్మిట్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో పాటు దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు.

వేద న్యూస్

మంగళవారం డిసెంబర్ 09, 2025

# స్టార్ ప్లేయర్‌పై వేటు...

## – టీ20 ఆడే భారత తుది జట్టు ఇదే?



**వేద న్యూస్ డెస్క్:**

దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్, ఇప్పుడు ఐదు మ్యాచ్‌ల టీ20 పోరుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 9న కటక్ వేదికగా తొలి టీ20 జరగనుండగా ఈ మ్యాచ్ రెండు జట్లకు అత్యంత కీలకం. వచ్చే ఏడాది జరిగే ప్రపంచ కప్‌కు ముందు ఇదొక పెద్ద రిహార్సల్ కావడంతో ఇరు జట్లు జాగ్రత్తగా వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ మ్యాచ్ కోసం సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కటక్ బారాబతి స్టేడియం పిచ్‌ను ఎర్రమట్టితో సిద్ధం చేసినట్లు జాతీయ మీడియా తెలిపింది. దీంతో ఇక్కడి వికెట్ పేసర్లకు ఎక్కువగా అనుకూలించే అవకాశం ఉంది. దీనితో భారత్ రెండే స్పిన్నర్లతో బరిలోకి దిగే సూచనలు కనిపిస్తున్నాయి. గాయాల కారణంగా ఓ పక్కకు వెళ్లిన శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులో కనిపించబోతున్నారు. వీరి రావడంతో టీమిండియా మధ్యవర్తి భాగం, బౌలింగ్ విభాగం మరింత బలపడనుంది. అయితే మూడో స్పిన్నర్‌గా ఉన్న వాషింగ్టన్ సుందర్‌కు ఈ మ్యాచ్‌లో అవకాశం రాకపోవచ్చని సమాచారం. అతని స్థానంలో శివమ్ దూబేను పేస్ ఆల్‌రౌండర్‌గా వినియోగించే అవకాశం ఎక్కువ. సీమర్ల విభాగంలో జస్‌ప్రీత్ బుమ్రా స్థానం దాదాపు ఖాయం. అతనితో పాటు అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి. అవసరమైతే దూబేకి బౌలింగ్ బాధ్యతలు అప్పగించొచ్చు. ఇక స్పిన్ విభాగంలో అక్షర్ పటేల్‌కు అవకాశం తగ్గుతున్నట్లు తెలుస్తోంది. అక్షర్‌ను ఆడిస్తే కుల్దీప్ యాదవ్‌కు విశ్రాంతి ఇవ్వొచ్చు, లేదంటే కుల్దీప్‌ను కొనసాగిస్తే అర్ష్‌దీప్ కూర్చోవాల్సి రావచ్చు. వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్‌ను ఆడించే దిశగా టీమ్ మేనేజ్‌మెంట్ మొగ్గుచూపుతోంది. అతను విఫలమైతే తదుపరి మ్యాచ్‌ల్లో జితేష్ శర్మను పరిశీలించ బోతున్నట్లు సమాచారం.

భారత్ తుది జట్టు – అంచనా

శుభ్‌మన్ గిల్,అభిషేక్ శర్మ,సూర్యకుమార్ యాదవ్,తిలక్ వర్మ,హార్దిక్ పాండ్యా,శివమ్ దూబే,సంజూ శాంసన్, జితేష్ శర్మ,అక్షర్ పటేల్,జస్‌ప్రీత్ బుమ్రా,వరుణ్,చక్రవర్తి,కుల్దీప్ యాదవ్ , అర్ష్‌దీప్ సింగ్ పేస్ బౌలర్లకు అనుకూల పిచ్ ఉండడంతో తొలి టీ20లో భారత బ్యాటింగ్, బౌలింగ్ కలయిక ఎలా రూపుదిద్దుకుంటుందో అభిమానుల్లో ఉత్సుకత పెరిగింది.

# స్లో ఓవర్లకు కఠిన శిక్ష

## – భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో భారీ కోత




**వేద న్యూస్ డెస్క్:**

విశాఖ వేదికగా అద్భుత విజయంతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియాకు ఐసీసీ నుంచి అనూహ్యమైన షాక్ తగిలింది. రాయ్‌పూర్ వన్డేలో నిర్ణీత సమయంలో ఓవర్లు పూర్తి చేయకపోవడంతో భారత క్రికెటర్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించినట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి అధికారికంగా ప్రకటించింది. కెప్టెన్ కేఎల్ రాహుల్ తన పొరపాటు అంగీకరించడంతో, శిక్ష అమలులోకి వచ్చింది.సిరీస్ పరంగా చూస్తేరాంచీ మ్యాచ్‌లో ఉత్కంఠ విజయంతో ముందంజ వేసిన భారత్, రాయ్‌పూర్‌లో విరాట్ కోహ్లీ (105), రుతురాజ్ గైక్వాడ్ (102) శతకాలతో భారీ స్కోరు సాధించినప్పటికీ, సఫారీలు 359 పరుగుల లక్ష్యాన్ని మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే చేధించి సిరీస్‌ను సమం చేశారు. అనంతరం కీలకమైన మూడో వన్డేలో 9 వికెట్ల భారీ తేడాతో గెలిచి, భారత్ 2–1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అయినా ఈ శిక్షతో భారత జట్టుకు ఊహించని ధాక్కా తగిలినట్టే.

# స్మృతి తిరిగి మైదానంలో

## – వివాహ రద్దు తర్వాత నెట్స్‌లో జోరుగా ప్రాక్టీస్



**వేద న్యూస్ డెస్క్:**

భారత మహిళా క్రికెట్‌లో స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వ్యక్తిగత జీవితం పై ఇటీవల వచ్చిన పరిణామాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. స్మృతి, సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్‌ల మధ్య నిశ్చయించిన వివాహం రద్దయిందని ఇద్దరూ స్వయంగా ప్రకటించిన తర్వాత, స్మృతి తొలిసారి మళ్లీ మైదానంలో కనిపించారు. తిరిగి నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలు పెట్టిన ఫొటోను ఆమె సోదరుడు శ్రవణ్ మంధాన సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది క్షణాల్లో వైరల్ అయింది. అభిమానులు “స్మృతి ఈజ్ బ్యాక్” అంటూ సందడి చేస్తున్నారు. డిసెంబరు 21 నుంచి స్వదేశంలో శ్రీలంక జట్టుతో జరగబోయే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం స్మృతి సిద్ధమవుతోంది. భారత జట్టులో కీలక స్థానం ఉన్న ఆమె, ప్రపంచ కప్ విజయానికీ ప్రధాన కారణాల్లో ఒకరు కావడంతో ఈ సిరీస్‌పై దేశీయ క్రికెట్ అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. వ్యక్తిగత పరిస్థితులను పక్కన పెట్టి మళ్లీ సంపూర్ణ దృష్టిని క్రికెట్‌పై పెట్టిన స్మృతి ధైర్యాన్ని క్రీడాభిమానులు ప్రశంసిస్తున్నారు. ఇటీవల స్మృతి, పలాశ్‌లు వేర్వేరుగా చేసిన ప్రకటనల ప్రకారయిపెళ్లి రద్దుకి కుటుంబ పరిస్థితులు, అనారోగ్య సమస్యలు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ విషయంపై స్మృతి తన గోప్యతను గౌరవించాలని ప్రజలను కోరింది. ఇక వ్యక్తిగత జీవితంలో వచ్చిన ఈ విరామం, మంధాన దూకుడు ఆగడానికి కారణం కాలేదని, మైదానంలో తిరిగి కనిపించడం స్పష్టంగా తెలిపింది. భారత జట్టు తదుపరి సిరీస్‌లో స్మృతి కీలక బ్యాటర్‌గా మరోసారి మెరుస్తుందన్న నమ్మకం అభిమానుల్లో కనబడుతోంది.

# హర్షిత్ రాణాకు మద్దతుపై స్పష్టతనిచ్చిన గంభీర్

**వేద న్యూస్ డెస్క్:**



టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణాకు వరుస అవకాశాలు ఇవ్వడంపై వస్తున్న చర్చలకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టత ఇచ్చారు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ముగిసిన తర్వాత జరిగిన మీడియా సమావేశంలో గంభీర్ మాట్లాడుతూ, హర్షిత్‌కు జట్టులో స్థానం లభించడం ఎలాంటి వ్యక్తిగత మద్దతు వల్ల కాదని, పూర్తిగా అతని బ్యాటింగ్ సామర్థ్యమే కారణమని స్పష్టం చేశారు. హర్షిత్‌ను కేవలం బౌలర్‌గా మాత్రమే కాకుండా, బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా తీర్చిదిద్దాలని జట్టు ఆలోచన ఉందని గంభీర్ తెలిపారు. “2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని హర్షిత్ వంటి ఆటగాడిని ఎనిమిదో స్థానంలో నమ్మకంగా బ్యాటింగ్ చేయగల ఆటగాడిగా సిద్ధం చేయాలనుకుంటున్నాం. బంతితోనే కాదు, బ్యాట్‌తో కూడా మ్యాచ్ పరిస్థితిని మార్చగల సామర్థ్యం అతనిలో ఉంది. అందుకే వరుస అవకాశాలు ఇస్తున్నాం” అని పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో, ముఖ్యంగా దక్షిణాఫ్రికా వంటి కఠిన పర్యటనల్లో, ముగ్గురు ప్రధాన పేసర్లతో పాటు సమతుల్యం కలిగిన జట్టు అవసరమవుతుందని గంభీర్ అన్నారు. “జట్టులో సరైన సమతుల్యం చాలా ముఖ్యం. బ్యాటింగ్ చేయగల పేసర్ ఉంటే జట్టుకు అదనపు బలం లభిస్తుంది. అదే దృష్టితో హర్షిత్‌ను ఎదగనిస్తున్నాం” అని వివరించారు. గంభీర్ వ్యాఖ్యలతో హర్షిత్ రాణాపై వస్తున్న అనేక ఊహాగానాలకు తెరపడింది. యువ పేసర్‌ను దీర్ఘకాలిక ప్రాజెక్ట్‌గా తీసుకుని టీమిండియా ముందుకు సాగుతున్నట్లు స్పష్టమైంది.

# మీరు ఊహించని చీకటి లోకం



**వేద న్యూస్ డెస్క్:**

తాజాగా విడుదలైన ‘ఈషా’ ట్రైలర్ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేపింది. బన్నీ వాస్ – వంశీ నందిపాటి హిట్ కాంబినేషన్‌లో, రాజు వెడ్స్ రాంబాయ్ ఫేమ్ అఖిల్‌రాజ్, త్రిగుణ్ హీరోలుగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించిన ఈ హారర్ థ్రిల్లర్ డిసెంబరు 12న థియేటర్లలోకి రానుంది. దర్శకుడు శ్రీనివాస్ మన్నె అల్లిన ఈ కథ, రెగ్యులర్ హారర్ సినిమాలకంటే పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. ట్రైలర్ ప్రారంభంలో వచ్చే “మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది” అనే లైన్‌తోనే సినిమా మూడ్‌ను సెట్ చేశారు. దెయ్యాలు%–%ఆత్మలు లేవని నమ్మే స్నేహితుల గ్యాంగ్, మూఢనమ్మకాల్ని, దొంగ బాబాల్ని ఎక్స్‌పోజ్ చేయడానికి బయలుదేరుతుంది. ఈ క్రమంలో బాబ్లూ పృథ్వీరాజ్ విసిరిన “ఆత్మలు ఉన్నాయని నిరూపించండి” అనే ఛాలెంజ్ వారిని ఓ భయానకమైన, తెలియని లోకంలోకి నెట్టేస్తుంది. ట్రైలర్ మొత్తం బ్లూ –డార్క్ టోన్‌లో సాగుతూ ప్రేక్షకుల్లో టెన్షన్ పెంచుతుంది. పాడుబడ్డ బంగ్లా సెట్, నేలమీద యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్%ఔ% వీటన్నీ సినిమాకి ఓ థ్రిల్లింగ్ మూడ్ తీసుకొచ్చాయి. కెమెరామెన్ సంతోష్ లైటింగ్ డిజైన్ భయాన్ని మరింతగా ఎలివేట్ చేసింది. ధృవన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గూస్‌బంప్స్ రేపుతూ హారర్ ఎఫెక్ట్‌ను డబుల్ చేసింది. క్లైమాక్స్ భాగంలో వచ్చే ఫాస్ట్ కట్స్, షాకింగ్ ట్విస్ట్‌లు సినిమాపై భారీ క్యూరియాసిటీని సృష్టించాయి. సాధారణ హారర్ థ్రిల్లర్ కంటే ఎక్కువగా అనిపించే పాయింట్‌తో తెరకెక్కిన ‘ఈషా’ ఓ నిజమైన డార్క్ హారర్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుందని ట్రైలర్ స్పష్టంగా చెబుతోంది. డిసెంబరు 12న థియేటర్లలోకి రానున్న ఈ సినిమా, హారర్ ప్రేమికులకు పక్కా కొత్త అనుభూతి ఇవ్వనుందని ట్రైలర్ చూసిన ప్రేక్షకుల స్పందన చెప్పుతోంది.

# అఖండ 2 విడుదలపై కొత్త ఆశలు


**వేద న్యూస్ డెస్క్:**



బాలకృష్ణ నటించిన “అఖండ 2” కోసం దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డిసెంబరు 5న భారీగా విడుదల కావాల్సిన ఈ సినిమా, నిర్మాతల ఆర్థిక సమస్యల కారణంగా చివరి నిమిషంలో వాయిదా పడడంతో అభిమానుల్లో తీవ్ర నిరాశ మొదలైంది. అయితే ఇప్పుడు ఈ పెద్ద సినిమాకు సంబంధించిన శుభసూచన బయటకు వచ్చింది. ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తెలిపిన ప్రకారం, సినిమా చుట్టూ ఉన్న ఆర్థిక ఇబ్బందులు పూర్తిగా పరిష్కారమై పోయాయి. మేకర్స్ అన్ని క్లియరెన్స్‌లు పూర్తి చేసినందున, డిసెంబరు 12న అఖండ 2 విడుదలయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉందని ఆయన వెల్లడించారు. రిలీజ్ కోసం సమయం కోల్పోవడం పెద్దగా ప్రభావం చూపదని, బాలయ్య చిత్రం కావడంతో ఓపెనింగ్స్ ఎలాగూ భారీగానే ఉంటాయని స్పష్టం చేశారు. అయితే ముందుగా ప్రకటించిన తేదీన విడుదలైతే మొదటి రోజు రాబడిలో 3%–%4 కోట్ల వ్యత్యాసం ఉండొచ్చని కూడా తమ్మారెడ్డి అభిప్రాయపడ్డారు. పెద్ద చిత్రాలకు తొలి మూడు రోజులు కీలకమని, ఆ పరిమితిలోనే ఎక్కువ రెవెన్యూ వస్తుందని తెలిపారు. ఇప్పటికే ఆస్ట్రేలియా సహా కొన్ని ఓవర్సీస్ ప్రాంతాల్లో అఖండ 2 కోసం టికెట్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. దీనితో, మేకర్స్ త్వరలోనే అధికారిక రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తారనే నమ్మకం ఫ్యాన్స్‌లో మరింత పెరిగింది. డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయాల్సిన ఈ భారీ యాక్షన్ డ్రామా, నిర్మాతల పాత బాకీలు మరియు ఫైనాన్షియర్ల సెటిల్‌మెంట్ సమస్యల కారణంగా వాయిదా పడింది. ఈ అకస్మాత్తు నిర్ణయం అభిమానులకు పెద్ద షాక్ ఇచ్చినా, ఇప్పుడు మళ్లీ కొత్త ఆశలు మొదలయ్యాయి. డిసెంబరు 12 – అఖండ 2 భారీగా థియేటర్లలోకి వస్తుందా? అన్ని సూచనలు చూస్తే, సమాధానం “అవును” అన్నట్లే కనిపిస్తోంది.

# వారణాసి టైటిల్ చూపించి ఆశ్చర్యపరిచిందన్న అనిల్

**వేద న్యూస్ డెస్క్:**




మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సంపూర్ణ కుటుంబ%–%హాస్య నాటిక “మన శంకర వరప్రసాద్ గారు”పై అంచనాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. చిత్రీకరణ వేగంగా ముందుకు సాగుతున్న తరుణంలో, విక్టరీ వెంకటేష్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్న దర్శకుడు అనిల్, చిత్రానికి సంబంధించిన అనేక విశేషాలను పంచుకున్నారు. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోలో చిరంజీవి తొలి గీతం చిత్రీకరణ జరుగుతోందని, ఈ గీతానికి ఆట సందీప్ నిర్మాణ శైలిని అందిస్తున్నారని చెప్పారు. రాబోయే జనవరి పన్నెండున ప్రేక్షకుల ముందుకు రావడానికి ఏర్పాట్లు జరుగుతుండడంతో ప్రచార కార్యక్రమాలు మరింత వేగవంతమయ్యాయని తెలిపారు. ఇప్పటికే విడుదలైన ‘శశిరేఖ’ గీతానికి వచ్చిన స్పందన తన బృందానికంతా పెద్ద ఉత్సాహం కలిగించిందని, చిరంజీవి%–%నయనతార జంటను మళ్లీ వెండితెరపై చూడబోతున్న అభిమానుల ఆనందం ఎంతో ఉంటుందని అన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073